www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 6 సెప్టెంబర్ 2024

నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల, పెదపల్ల పిహెచ్‌సిల ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాలపై గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ డి.సువర్చల దేవి, డాక్టర్ భవాని శంకర్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలక్ష్మిలు మాట్లాడుతూ ఈనెల 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తారన్నారు. ఎవరైనా నేత్రదానం చేసేవారు ఉంటే నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా నివాసాల ఆవరణలో వర్షపు నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతికుమార్, హెచ్ఇ సూర్యనారాయణ, హెచ్‌వి ఎఆర్‌బి.మణి, హెచ్ఎస్ శివప్రసాద్, ఎఎన్ఎంలు, ఎమ్మెల్హెచ్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు

కలుషిత కోరల్లో సా(తా)గునీరు

- డ్రెయినేజీలను తలపిస్తున్న పంట కాలువలు
- లక్షలాది మందికి తాగునీటి సరఫరాకు ఇవే ప్రధాన ఆధారం
- గొట్టాల అనుసంధానంతో నీరు కలుషితం
- చోద్యం చూస్తున్న అధికారులు

గోదావరి జిల్లాలకు కాలువల ద్వారా సాగునీరు - తాగునీరు పుష్కలంగా లభిస్తున్నది. గోదావరి జలాలు ఈ కాలువల ద్వారా ప్రవహిస్తూ కలుషితం అవుతున్నాయి. ఈ కలుషిత నీరు తాగిన ప్రజలు వ్యాధులకు గురౌతున్నారు. ఈ విషపూరితమైన నీటి వలప పంటలు'చీడ-పీడలకు' గురవుతున్నాయి.

ప్రజాశక్తి-రాజోలు

జిల్లాలోని 75 శాతం ప్రజల దహార్తిని తీర్చాలన్న, పంటలు పండాలన్న ఈ కాలువలే ఆధారం...ఆలాంటి ఈ పంట కాలువలు జిల్లాలో సుమారు 35 లక్షల మంది దాహార్తిని తీరుస్తున్నాయి. 4.50 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తున్నాయి.ఇంతటి ప్రాధాన్యమున్న కాలువల అభివద్ధిని యంత్రాంగం విస్మరిస్తోంది.దీనికితోడు కొందరి నిర్వాకం వల్ల కాలువల్లో నీరు కలుషితమవుతోంది.జిల్లాలో మధ్య, తూర్పు డెల్టాల్లో 431 కిలోమీటర్ల పొడవున 10 ప్రధాన పంట కాలువలు, వాటికి అనుసంధానంగా 2,024 కిలోమీటర్ల మేర 1500 పిల్ల కాలువలు ఉన్నాయి.ప్రధాన పంట కాలువలపై ఆధారపడి జిల్లాలో 46 సమగ్ర రక్షిత నీటి పథకాలను నిర్వహిస్తున్నారు.ఇవి రోజూ సుమారు 23 లక్షల మందికి తాగునీటి అవసరాలు తీరుస్తున్నాయి. వీటితో పాటు రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలు, కొన్ని పురపాలక సంఘాల పరిధిలో సుమారు 12 లక్షల మందికి తాగునీటి సరఫరాలో కూడా ఈ కాలువలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.నీటి పథకాలకు ముడి నీటిని సరఫరా చేస్తున్న కాలువలు స్వార్థపరుల చేష్టలతో మురుగుమయంగా మారుతున్నాయి. జిల్లాలో పలు చోట్ల ఇళ్ల నుంచి మురుగునీటి పైపులు, మరుగుదొడ్ల గొట్టాలను కాలువల్లోకి అనుసంధానించడంతో కాలువల్లో నీరు కలుషితమవుతోంది.ఇక గ్రామాల్లో సేకరించిన చెత్త, పశువుల మత కళేబరాలను సైతం కాలువల్లో పడేస్తున్నారు.జిల్లాలో సామర్లకోట, కాకినాడ, మండపేట, కోరింగ, ఇంజరం, కాకినాడ-మంజూరు జంక్షన్ కెనాల్ (కె.ఎం.జె), పి.గన్నవరం, అమలాపురం, ముక్తేశ్వరం కేంద్రాలుగా 10 ప్రధాన పంట కాలువలున్నాయి. వీటిలో ప్రవహిస్తున్న జలాలు తాగునీటి ప్రాజెక్టులకు పైపులైన్ల ద్వారా వెళ్తుంది. అక్కడ ఆ నీటిని శుద్ధిచేసి ప్రజలకు తాగునీరుగా సరఫరా చేస్తున్నారు.

నీరు కలుషితమవడంతో..

రెండున్నర దశాబ్దాల కిందటి వరకు ఈ కాలువలను ఎంతో పవిత్రంగా చూసేవారు. కాలక్రమంలో కాలువల్లో నీరు కలుషితమవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ప్రధాన పంట కాలువలు మొదలుకుని పిల్ల కాలువలు సైతం మురుగుమయంగా మారుతున్నాయి. జిల్లాలో లక్షలాది మంది ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఈ పంట కాలువలను ప్రక్షాళించేందుకు ప్రస్తుతం అనువుగా ఉంటుంది.ప్రధానంగా పంట కాలువలకు అనుసంధానించి ఉన్న మురుగునీటి గొట్టాలను మూసివేయించాల్సి ఉంది. ఈ దిశగా ఉన్నతాధికారులు చర్యలు చేపడితే కాలువల్లో నీరు కలుషితం కాకుండా చూడొచ్చు. దీనిపై కార్యాచరణకు జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆయా కమిటీల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులను సభ్యులుగా నియమిస్తే ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుంది.

అడిగేవారు లేకపోవడంతో

వంద సంవత్సరాలకు పూర్వం నిర్మించిన ఆనకట్టలు, బ్యారేజీలు, లాకులు, షట్టర్లు, టన్నెళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. కాలువలు కూడా చాలాచోట్ల మేటలు వేశాయి. నాచు, తూటి, గుర్రపు డెక్క, రెల్లుగడ్డి పెరిగాయి. కాలువగట్లు బలహీనంగా ఉన్నాయి. చాలాచోట్ల గండ్లు పడుతున్నాయి. మరికొన్నిచోట్ల కాలువగట్లపై మట్టిత్రవ్వుకుపోవడం జరుగుతున్నది. అప్పుడప్పుడు అరకొరగా మరమ్మతులు చేస్తున్నప్పటికీ కట్టుదిట్టమైన రక్షణచర్యల్ని ప్రభుత్వం చేపట్టడం లేదు.చాలాచోట్ల ఈ కాలువగట్లుపైన ఆలయాలు, మండపాలు నిర్మించబడుతు న్నాయి. మరికొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పక్కాభవన నిర్మాణాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ ఇరిగేషన్, పిడబ్ల్యూడి వారుగాని, ప్రభుత్వ అధికారులుగాని వీటిపై ఏ విధమైన చర్యలు చేపట్టడం లేదు. ఇదివరలో ఈ కాలువలపైన అజమాయిషీ చేసే డెల్టా కలాసులు, మైలు కూలీలు ఉండేవారు. ఆ సిబ్బంది ఇప్పుడు ఎక్కడ లేదు. పవిత్రమైన, ప్రాణాధారమైన కాలువల నీరు ఇన్ని రకాలుగా కాలుష్యం అవుతున్నందున ప్రభుత్వ యంత్రాంగం ఇంతవరకు ప్రదర్శిస్తున్న నిర్లిప్తతను ఇకనైనా విడనాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

చెత్త, వ్యర్థాలతో పూడికుపోయిన సఖినేటిపల్లి ప్రధాన పంట కాలువ

కలుషిత కోరల్లో పి.గన్నవరం ప్రధాన పంట కాలువ

ఇలా చేస్తే పూర్వవైభవమే

- కాలువల్లో పూడిక, తూడు ఎప్పటికప్పుడు తీసివేయాలి.
- కాలువగట్లను కట్టుదిట్టం చేయాలి. ఆలయాలు, మందిరాలు కట్టకుండా నిరోధించాలి.
- ఇళ్లల్లోని లెట్రిన్ గొట్టాలు కాలువల్లోకి పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలి.
- డ్రెయినేజీలు ఈ కాలువ లోకి రాకుండా అరికట్టాలి.
- గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు, మున్సి పల్ కార్పొరేషన్‌లకు, గృహస్తులకు ప్రభుత్వం నోటీసుల ద్వారాను, టాంటాం ద్వారాను ఆదేశాలు జారీ చేసి, కాలువలు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి.
- గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాలువలు కాలుష్యం కాకుండా ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలి. లేకపోతే కాలువలకు మనుగడ అసాధ్యం

పెరిగిన వరద నీటి ప్రవాహం

ఆందోళనలో లంక గ్రామాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎగువున కురుస్తున్న వర్షాలకు గోదావరి వరద నీటి ప్రవాహం గురువారం పెరిగింది. దీంతో లోతట్టు గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలు లంక గ్రామాలకు వెళ్లే రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

మామిడికుదురు: గోదావరిఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ధవళేశ్వరం వద్ద వద్ద వరద నీరు పోటెత్తడంతో మామిడికుదురు,పి గన్నవరం మండలాల పరిధిలో లంక గ్రామాలకి వెళ్లే రహదారులు గురువారం జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి కనకాయలంక కాజవ్ నీట మునగడంతో ఆ ప్రాంత వాసులు నాటు పడవలను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తున్నారు ఊడిమూడిలంక వద్ద వరద ఉధతిని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అధికారులతో సందర్శించి పడవలపై రాకపోకలు సాగించేవారు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని ఆదేశించారు వరద ప్రభావిత ప్రాంతాలైన పాశర్లపూడిలో శ్రీరామపేట తదితర వరద ప్రభావిత ప్రాంతాలను ఆర్‌డిఒ కేశవ వర్ధన రెడ్డి, తహశీల్దార్ మత్యుంజయరావు సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు లోతట్టు ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు పెదపట్నం, కె.ఏనుగుపల్లి, పెదపట్నం లంక, గ్రామాల్లో వాణిజ్య పంటలతో పాటు పశు గ్రాసం నీట మునిగింది. పెదపట్నంలంక బి దొడ్డవరం, అప్పనపల్లి గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి గురువారం రాత్రి జలదిగ్బంధంలో చిక్కుకుంది. మూడు లంక గ్రామాలకు వెళ్లే రహదారి జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో రవాణా వ్యవస్థ సంబించి పోయింది. అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి స్నాన ఘట్టం పూర్తిగా వరద నీట మునిగింది. లంక గ్రామాల్లో అధికారులు వరదల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి శివారు చాకలిపాలెం ఏటి గట్టు దిగువన ఉన్న కనకాయలంక కాజ్ వే గురువారం వరద నీట మునిగింది. పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో కనకాయలంక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సరిహద్దులో ఉండటంతో గ్రామస్థులకు ఏ అవసరం వచ్చినా చాకలిపాలెం రావాల్సిందే. సాధారణ వరదకే ముంపు బారిన పడటంతో ప్రపంచంతో ఆ లంక వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

ఆత్రేయపురం: గోదావరి నది ఉధతంగా ప్రవహించడంతో మండలంలోని గ్రామాల పరిధిలోగల వశిష్ట గౌతమి గోదావరి పాయలు లంకలను తాకాయి. ఇప్పటికే ఎంపిడిఒ అధికారులను అప్రమత్తం చేశారు. **కపిలేశ్వరపురం:** గోదావరి వరద నీరు పోటెత్తడంతో లంక గ్రామాల్లో కి తిరిగి వరద ప్రవాహం పెరిగింది. దీంతో కేదార్లంక, నారాయణలంక, వీధివారిలంక, పల్లపులంక , అద్దంకి వారి లంక గ్రామాల్లో అరటి, బెండ, దొండ, కంద, తదితర వాణిజ్య పంటలు వరద నీటిలో చిక్కుకున్నాయి. కోరుమిల్లి, తాతపూడి, కపిలేశ్వరపురం, పుష్కర ఘాట్లు వద్ద వరద నీరు పెరిగింది.

వరద నీటికి మునిగిన కనకాయ లంక కాజేవ్

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఎపి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల 14వ తేదీ (శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహించే కోర్టులు: 1. రాజమహేంద్రవరం 2. అమలాపురం 3. కాకినాడ 4. పెద్దాపురం 5. పిఠాపురం 6. రామచంద్రపురం 7. రాజోలు 8. ఆలమూరు 9. తుని 10. ముమ్మిడివరం 11. కొత్తపేట 12. ప్రత్తిపాడు 13. అనపర్తి 14. రంపచోడవరం 15. అడ్డతీగల ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరిస్తారన్నారు. కక్షిదారులంతా ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అమలాపురంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మంగాదేవి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల ప్రముఖుల విగ్రహాలకు నాయకలు పూలమాలలు వేసి నివాళుర్పంచారు.

అమలాపురం: భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన 42 మంది ఉపాధ్యాయులను సత్కరించారు..కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు హరి రామ్ గోపాల్, సంపత్ కుమార్, డిఇఒ కమల కుమారి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ.మధుసూదన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల కేంద్రంలోని సిద్ధార్థ స్కూల్లో సంస్థల అధినేత కె.ముల్లారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రామచంద్రపురం :** అజ్ఞాన అంధకారం తొలగించి విజ్ఞాన దీపం వెలిగించినవారే ఉపాధ్యాయులు అని ఎంపిపి అంబటి భవాని వ్యాఖ్యానించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు పాపాజీ మాస్గార్‌ను, పి.విజయలక్ష్మిని, మోహన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి, వాసంశెట్టి సత్యం, వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ వాడ్రేవు సాయిప్రసాద్ ఎంఇఒ మీనపూడి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న సావిత్రీ బాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు బిసి సేన అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు, నాగేశ్వరరావు ఆయన సతీమణి యాట్ల రోజారాణి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ జనవరి 3న సావిత్రీ బాయి పూలే జయంతి రోజున మహిళా టీచర్స్ డే గా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని, ఆమెకు భారతరత్నఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మత్స్యకారులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** కె.జగన్నాథపురం జెడ్‌పి హైస్కూల్ వద్ద ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వివేకానంద సేవా సమితి నాయకులు గనిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఉపాధ్యాయులకు, ఎంపీ స్కూల్ ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ టీచర్ లకు నాన్ టీచర్స్ స్టాఫ్‌కి శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్స్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లాది మల్లి బాబు మాస్టారు, వార్డ్ మెంబర్ శ్రీకాకోలపు రాధాకృష్ణ, యనమదల వెంకటరమణ, తాడినాటి వెంకటేశ్వరరావు, నల్లా మణికంఠ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సూర్యకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన కారింకి వెంకట సత్యనారాయణను ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎంఇఒలు పి.వరప్రసాదరావు, పచ్చా సాహెబ్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఘనంగా సన్మానించారు. **అమలాపురం రూరల్ :** అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల్లో గురుపూజ దినోత్సవ వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు నడుమ ఘనంగా జరిగాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్.నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, వైస్ ఛైర్మన్ కరాటం ప్రవీణ్, కె.శ్రావణ్ దిలీప్, చోడే జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం :** మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. భీమనపల్లి పంచాయతీ భట్టుపాలెం ఎవిఎస్ఎన్ జూనియర్ కళాశాల అమృత ఇంగ్లిష్ మీడియం స్కూల్లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం లో ప్రిన్సిపల్ అడపా గోపాలకృష్ణ, ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ మధుర కృపానందం తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ గోపాలకృష్ణను ఘనంగా సత్కరించారు. సింహాచలం, విజయ, స్వరూప, హరిత, శ్యామల, సదాలక్ష్మి, మోహన్ కుమార్, నిమ్మకాయల వెంకటేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం :** మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కపిలేశ్వరపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలోల పాఠశాల హెచ్ఎం వంగా శ్రీనివాస్ ఉపాధ్యాయులను సత్కరించారు. **కాట్రేనికోన :** చెయ్యేరు శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్ని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస కుమార్, కళాశాల పాలక వర్గ సభ్యులు సందీప్, కళాశాల విద్యశాఖాధిపతి ఎస్.జయ లక్ష్మి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల పరిధిలోని గోపాలరావు ఎంపిపి స్కూల్ పిఎస్ హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు పిఎస్ఎ మంగాదేవి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. గురువారం అమలాపురం లో జరిగిన కార్యక్రమంలో డిఇఒకమలకుమారి, ఎంఎల్‌సి ఐవి, అమలాపురం మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల కాట్రేనికోన మండలం విద్యాశాఖ అధికారి వెంకట రమణ, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ఆమె కు శుభాకాంక్షలు తెలిపారు.

భట్టుపాలెంలో ప్రిన్సిపల్ గోపాలకృష్ణను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద గురుపూజోత్సవం

అయినవిల్లి మండలంలోని కె.జగన్నాథపురం జెడ్‌పి హైస్కూల్ వద్ద ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు గంగుమల్ల కాశి అన్నపూర్ణ

కపిలేశ్వరపురం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో గురుపూజోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కార్టూ'నిజం'



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ అభినందన

ప్రజాశక్తి-ఆలమూరు:

మండలం నుంచి ఆంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరి ఎంపికయ్యారు. వారు గురువారం కలెక్టరేట్లో అవార్డులు అందుకున్నారని పివి.సుబ్బరాజు తెలిపారు. వీరికి యుటిఎఫ్ మండల శాఖ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇందులో చొప్పెల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో ఉపాధ్యాయినిగా పని చేస్తున్న భాగ్యలక్ష్మికి, జొన్నాడ జెడ్‌పి హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఎండి.అసాదుల్లాఖాన్ ఉన్నారు. అభినందించిన వారిలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ నేతలు వైవివి.రమణ, జె.మనోజ్ కుమార్, పివివిజిఎస్ఎన్ మూర్తి, నాగులకొండ శ్రీనివాస్, లోకేష్, ఎస్‌టియు నేతలు చక్రవర్తి, వంశీకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను అభినందిస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సేవలందిస్తున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ఎంఎల్ఎ దాట్ల

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విజయ వాడలో కురిసిన వర్షాలకు వరదలతో అల్లాడుతున్న భాదితుల సహాయక చర్యల్లో ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు నిర్విరామంగా సేవలందిస్తున్నారు. మూడవ రోజైన గురువారం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు విజయ వాడ లోని 61వ డివిజన్ శాంతి నగర పరిధిలోని బాధిత కుటుంబాలకు పాలు.బిస్కెట్స్ ప్యాకెట్లు లతో పాటు ఆహార పదార్థాలు మంచినీటిని పంపిణీ చేశారు.వీరితో పాటు నియోజక వర్గానికి చెందిన పలువురు టిడిపి నాయకులు పాల్గొని సేవలందించారు.

విజయవాడ వరద బాధితులకు సాయం

రావులపాలెం నుంచి నిత్యావరాలు పంపిస్తున్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు, నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయవాడ వరద బాధితుల కోసం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలువురు నిత్యావసరాలను, ఆహార పదార్థాలను, వాటర్ బాటిల్స్‌ను, పాలు తదితర వస్తువులను గురువారం అందజేశారు. వీటిని వాహనాల్లో విజయవాడ తరలించారు.

రూ.10 లక్షల విలువైన నిత్యావసరాలు

రావులపాలెం: కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, ఆయన తనయుడు యువ నేత బండారు సంజీవ్‌ల ఆధ్వర్యంలో గురువారం కొత్తపేట నియోజకవర్గం నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన నిత్యావసర వస్తువులను విజయవాడ వరద బాధితులకు పంపించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నుంచి నాలుగు వాహనాల్లో దాతల సహకారంతో సమకూర్చిన 10 టన్నుల బియ్యం, 7 టన్నుల కూరగాయలు, 10 వేల వాటర్ బాటిళ్లు, 20 వేల వాటర్ ప్యాకెట్లు, 2వేల పాల ప్యాకెట్ ప్యాకెట్లను విజయవాడ పంపించారు. వరద బాధితుల సహాయార్థం దాతృత్వం చాటుకున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్, మడికి కూరగాయల మార్కెట్ అసోసియేషన్, ఇటుక బట్టి యూనియన్ సభ్యులను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** విజయవాడ వరద భాదితులకు మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సభ్యుడు ఏపుగంటి సత్య సాయిబాబు సొంత నిధులు వాటర్ బాటిల్స్, చీరలు, ఫుడ్, నిత్యావసర సరుకులు వాహనంలో పంపించారు. వాహనాన్ని కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బండారు బాబీ, కాకులపాటీ సత్య, ముదునూరి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న కాశి విశ్వనాథ్

సాత్విక్ సాయిరాజ్ రూ.2 లక్షల విరాళం

అమలాపురం: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎపి సిఎం సహాయనిధికి ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ రూ.2 లక్షల విరాళం ఇచ్చారు. ఈ మేరకు సాత్విక్ తరపున ఆయన తల్లిదండ్రులు టి.రంగమణి, ఆర్.కాశీ విశ్వనాథ్ గురువారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను కలిసి చెక్కును అందజేశారు. వరద బాధితులకు తమ వంతు సహాయం అందించిన సాత్విక్, ఆయన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

నేరాలు ఘోరాలు

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

రైలుపట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానిక రైల్వే ఎస్ఐ బి.లోవరాజు అందించిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజాము 2 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి స్థానిక స్టేషన్ మూడో నంబర్ ప్లాట్ ఫారం వద్ద పట్టాలు దాటుతుండగా ముంబై విశాఖపట్నం లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నలుపు జుట్టు, తెల్లబడిన గడ్డంతో ఉన్నాడు. 5.2 అడుగులు ఎత్తుకలిగి నలుపు, నీలం రంగు పొడవు చేతుల చొక్కా, ఆకుపచ్చ రంగు షార్ట్ ధరించి ఉన్నాడు. మృతిని తాలూకు వివరాలు లభించలేదని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వాహనం ఢీకొని చిన్నారి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

టాటా ఏసి వాహనం ఢీకొన్న ఘటనలో చిన్నారి గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని తాడిపూడి గ్రామానికి చెందిన ఇర్లపాటి నరేష్ టెంట్ హౌస్ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు. గురువారం నరేష్ వద్ద పనిచేసే గూడపాటి బాబి తన ఇంటి వద్ద ఉన్న సప్లై సామాన్లు తీసుకువెళ్లడానికి టాటా ఏసితో వచ్చి నరేష్ రెండో కుమారుడు లాస్విక్(2) ఢీకొన్నాడు. దీంతో చిన్నారి లాస్విక్‌కు గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై తండ్రి నరేష్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. శ్రీనివాసు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 15 రోజులు జైలు శిక్ష విధించారని రామచంద్రపురం ఎస్ఐ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆసాని తాతారావు గురువారం మద్యం సేవించి పట్టుబడ్డాడు. అతనిని రామచంద్రపురం ఎజెఎఫ్‌సిఎం కోర్టు జడ్జి నాయక్ 15 రోజులు జైలు శిక్ష విధించారని ఎస్ఐ పాటి వాసు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వివరించారు.

కారు ఢీకొని యువకునికి గాయాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణ శివారులో కారు మోటర్‌సైకిల్ ఢీకొన్న ఘటనలో యువకునికి గాయాలైనట్లు రామచంద్రపురం ఎస్ఐ పాటి వాసు గురువారం తెలిపారు. వివరాలు ఇవి.. రామచంద్రపురం కోట వారి వీధి సెంటర్లో మెయిన్ రోడ్డు మీద కారు ఎదురుగా వస్తున్న బైకు ఢీకొనడం వల్ల కడియాల ఈశ్వరానికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

50 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

రామచంద్రపురం గ్రామానికి చెందిన చిట్టూరి శ్రీనివాసరావు, గెడ్డం చిన్న వెంకటరత్నం బైకుపై సారా తరలిస్తుండగా పట్టుకున్నారు. వారి నుంచి 50 లీటర్ల సారాను స్వాధనం చేసుకున్నారు.కోరుకొండ సిఐ సత్య కిషోర్ ఆదేశాలతో సీతానగరం ఎస్ఐ డి.రామ్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడులు చేసి వారిని పట్టుకున్నారు. కోర్టుకు తరలించగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

రోగులకు వైద్య సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బంది

రాయభూపాలపట్నంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయభూపాలపట్నంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాండ్రకోట పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది గ్రామంలోని ఇంటింటికి తిరిగి అనారోగ్యగ్రస్తులను గుర్తించి వారిని శిబిరానికి తీసుకొచ్చి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్యం ప్రసన్న, పెనుమర్తి దొరబాబు, సానిపిని సురేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయవాడ ముంపు ప్రాంతంలో ఎంఎల్ఎ చినరాజప్ప సేవలు

ప్రజాశక్తి - సామర్లకోట

విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో బాధితులకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పలు సేవలు అందించారు. 19వ డివిజన్లో పిల్లలకు పాల ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. బాధితులకు భోజనాలను వడ్డించారు.

కృష్ణుని ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వరహాలయ్యపేటలోని కృష్ణుని ఆలయం వద్ద గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు, కమిటీ సభ్యులు దాకమూరి ఏడుకొండలు, కొత్త పవన్‌కుమార్, కర్లీ నాని, ఆనంద్, ముసిడిపల్లి కిరణ్‌కుమార్, అజయ్, మణికంఠ పాల్గొన్నారు.

ఎంఆర్ కళాశాలలో గురుపూజోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాలలో ప్రిన్సిపల్ జ్యోతిర్మయ్ ఆధ్వర్యంలో గురువారం గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - పిఠాపురం

కోర్టు భవన సముదాయాలను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

పట్టణంలో నూతనంగా నిర్మించిన కోర్టు భవనాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ వర్చువల్ విధానంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కోర్టు భవన సముదాయాలను జిల్లా జడ్జి గంధం సునీత ప్రారంభించారు. సర్వమత గురువులతో ప్రత్యేక ప్రార్థనలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కోర్టు హాలును న్యాయమూర్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గంధం సునీత మాట్లాడుతూ పిఠాపురంలో డిస్ట్రిక్ట్ మూన్ సఫ్ కోర్టు 1966లో ప్రారంభమైందని, తదనంతరం 1987లో సబ్ కోర్టుగా, 2014లో అదనపు జిల్లా కోర్టుగా మారిందన్నారు. హైకోర్టు ఆదేశాలతో 2017లో రూ.6.50 కోట్లతో నూతన కోర్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. 2018 లో నిర్మాణం ప్రారంభమైందని, తదానంతరం కోవిడ్, కొన్ని పరిస్థితుల వల్ల కోర్ట్ నిర్మాణం ఆలస్యం అయ్యిందన్నారు. కాంట్రాక్టర్, బార్ అసోసియేషన్, ఆర్ అండ్ బి, లోకల్ జ్యూడిషల్ అధికారులు సమన్వయంతో అందమైన కోర్టు నిర్మాణం పూర్తియిందని తెలిపారు. హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, నిధులు ఇవ్వడం ద్వారానే ఇంత చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో కోర్టు నిర్మించుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 12వ అదనపు జిల్లా జడ్జి వాసంతి, సీనియర్ జడ్జి బాబు, జూనియర్ సివిల్ జడ్జీలు విజయ రామేశ్వరి, వెంకట అపర్ణ, పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు రాజారావు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం, గండేపల్లి

స్థానిక బాలాజీ సౌక్ సెంటర్లో మార్స్ విద్యాసంస్థల అధినేత అడపా దుర్గారావు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామలింగేశ్వర రావు పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, కోరాడ రాజు, ఉడతల రమణారావు పాల్గొన్నారు. అలాగే గండేపల్లి మండలంలోని ఆనూరు గ్రామంలో ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు పర్యావరణ పరిరరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ కెరీర్ గైడెన్స్ డాక్టర్ డి.కిషోర్, ఎన్ఎస్ఎస్ పిఒలు డాక్టర్ ఎం.రఘునాథ్, చిట్టూరి రాంప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

రుణచెల్లింపుల అక్రమాలపై విచారణ చేయాలి

ప్రజాశక్తి- కడియం

వెలుగు పీడీకి వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ పాతంశెట్టి రాంజీ

మండలంలోని కడియపులంకలో ఇటీవల జరిగిన డ్వాక్రా సంఘాల బ్యాంకు రుణాల చెల్లింపుల్లో లక్షలాది రూపాయల అవకతవకలు జరిగాయనే వార్తలు వచ్చాయని, దీనిపై లోతుగా దర్యాప్తు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని కడియపులంక సర్పంచ్ పాతంశెట్టి రాంజీ డిమాండ్ చేశారు. దీనిపై రాజమహేంద్ర వరంలో గల వెలుగు పీడీ ఎన్‌విఎస్.మూర్తికి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు గ్రూపులకు సంబంధించి సుమారుగా రూ.20 లక్షలు డ్వాక్రా యానిమేటర్ గోల్‌మాల్ చేశారనే ఆరోపణలు వచ్చాయన్నారు. కడియపులంక, బుర్రిలంక, వెంకాయమ్మపేటలో సుమారు 370 డ్వాక్రా గ్రూపులను పరిశీలిస్తే మరింత అవకతవకులు బయటపడే అవకాశం ఉందన్నారు. 20 నెలలుగా పలు డ్వాక్రా సంఘాలు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను జమ చేయకపోయినా బ్యాంకు అధికారులు కానీ, వెలుగు సిబ్బంది కానీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బోడపాటి రాజేశ్వరి, కట్టా శివ, గట్టి చంద్ర దేవి, పలువురు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాన్ని నిలిపేయాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ఆర్ అండ్ బి రోడ్లు, ప్రభుత్వ భూములు ఆక్రమణదారులకు నిలయంగా మారాయి. రోడ్ల పక్కన నిలిచేందుకు కూడా చోటు లేకుండా ఆక్రమణ దారులు కట్టడాలు నిర్మించేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. గోపాలపురం చెక్ పోస్ట్ సెంటర్ నుంచి బస్టాండుకు వెళ్లే మార్గంలో నకిర్లమ్మ, సోమలమ్మ ఆలయాల సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డును ఆనుకుని బహిరంగంగానే రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టారు. ఆర్ అండ్ బి అధికారులు ఈ నిర్మాణాన్ని నిలిపేయాలని ఆదేశించినా బేఖాతరు చేస్తూ పనులు చేపడుతున్నారు. స్థానిక నాయకుల అండదండలతో దీన్ని నిర్మిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి రోడ్లను ఆనుకుని ఉన్న అక్రమ కట్టడాలు తొలగించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

జడ్‌పి హైస్కూల్లో నేత్రదాన పక్షోత్సవాలు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం పిహెచ్‌సి పరిధిలోని ఊనగట్ల జడ్‌పి హైస్కూల్‌లో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను గురువారం నిరవహించారు. ఈనెల ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని డాక్టర్ నిషిత తెలిపారు. పాఠశాలలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు చేశామని తెలిపారు. కంటి సంరక్షణ, నేత్రదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎఎన్‌ఎంలు, ఆశాలుపాల్గొన్నారు.

స.హ. చట్టంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - గోపాలపురం

రైతులకు సమాచార హక్కు చట్టంపై గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంఆ వ్యవసాయ అధికారి బి.రాజారావు మాట్లాడారు. ఈ చట్టాన్ని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందొచ్చన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంటాయన్నారు. చట్టం ఉపయోగాలు, చట్టాన్ని ఉపయోగించుకునే విధానాన్ని వివరించారు.

అంబాజీపేటలో మాట్లాడుతున్న ఎంపిడిఒ, తహశీల్దార్

ప్రశాంతంగా చవితి ఉత్సవాలు నిర్వహించాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతా వరణంలో నిర్వహించాలని, విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని అధికారులు, పోలీసులు గురువారం తెలిపారు.

అంబాజీపేట: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతా వరణంలో నిర్వహించుకోవాలని ఎంపిడిఒ జివి.సరోవరరావు కోరారు. గురువారం అంబాజీపేట ఎంపిడిఒ కార్యాలయంలో అన్ని గ్రామాల్లో ఆలయ కమిటీలతో సమావేశం ఏర్పాటు చేశారు. గణపతి విగ్రహాలు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ జె.వెంకటేశ్వరి అన్నారు. జెసి సూచనల మేరకు ప్రసాదం పంపిణీ భోజనాలలో డిస్పోజబుల్ ప్లేట్లు కాకుండా అరటి ఆకులు ఉపయోగించి వాతావరణాన్ని పరిరక్షణకు సహకరించాలని ఇఒపిఆర్‌డి బి.మమత కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పాల్గొన్నారు. **రామచంద్రపురం:** గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలు తప్పనిసరిగా పోలీసులు అనుమతి తీసుకోవాలని దానితోపాటు పందిళ్ల వద్ద విధిగా సి సి కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని రామచంద్రపురం సి ఐ కె. అశోక్ కుమార్ గురువారం తెలిపారు. **రాజోలు:** వినాయక ఉత్సవ కమిటీలు ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ అనుమతులుతప్పక పొందాలని రాజోలు ఎస్ఐ బి.రాజేష్ కుమార్ అన్నారు. **ఆత్రేయపురం:** వినాయక చవితి ఉత్సవాలపై ఎంపిడిఒ నాతి బుజ్జి గురువారం మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. **కొత్తపేట:** వినాయక చవితి పండగను ప్రశాంతకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర సూచించారు. **కాట్రేనికోన:** నాయక చవితి ని పురస్కరించుకొని ఉత్సవ కమిటీ లు అందరూ ప్రభుత్వం తెలిపిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ కమిటీల కు సూచించారు.

మట్టి ప్రతిమలు తయారు చేసిన విద్యార్థులు

ప్రజాశక్తి-మామిడికుదురు

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మట్టి విగ్రహాలను వాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ ఈదరాడ హై స్కూల్ విద్యార్థులు గురువారం అవగాహనా కార్యక్రమంలో నిర్వహించారు హెచ్ఎం సాయిబాబు ఆధ్వర్యంలో డ్రాయింగ్ టీచర్ బత్తుల శ్రీనివాస్ పర్యవేక్షణలో విద్యార్థులు స్వయంగా మట్టితో ప్రతిమలు తయారు చేసి వాటిని పాఠశాలలో ప్రదర్శించారు పెదపట్నం లంకలో ఏడిద రాజేష్ బందం పర్యావరణ పరిరక్షణలో భాగముగా 500 మట్టి ప్రతిమలను ఎంపిటిసి కొమ్ముల జంగమయ్య చేతుల మీదుగా ప్రతి ఏరియాలో పంపిణీ చేశారు .

'లయన్స్' ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

పర్యావరణం పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా అమలాపురం, లయన్స్ క్లబ్ దగ్గర, లైన్స్ క్లబ్ అమలాపురం వారు వినాయకుని మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోన్ చైర్పర్సన్ జివిఎస్.మల్లిబాబు విచ్చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వశిష్ట వారు మట్టి వినాయకునీ ప్రతిమలను పంపిణీ చేయడం ఆనందించ తగ్గ విషయమని, దీనివలన కాలుష్యాన్ని నివారించవచ్చని వినాయక చవితి పండుగ చేసుకునే భక్తులందరూ మట్టి వినాయకుని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవణం వేణు గోపాలరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అప్పనపల్లిలో ఇంటింటా వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లిలో ఫీవర్ సర్వేలో భాగంగా గురువారం నగరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కెజె. ప్రశాంత్ జ్వరపిడితుల ఇంటింటా వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు అవసరమైన వారికి ఇంటి వద్దనే డెంగీ, మలేరియా కిట్ల ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ సత్యవతి, ఎంఎల్‌హెచ్‌పి జె.నిఖిత, ఎంపిహెచ్ఎ యజ్ఞేశ్వరరావ్, ఎఎన్ఎంలు జి.శ్రీదేవి, జి.సంతోషి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

కె.పెదపూడిలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి-అంబాజీపేట

ముక్కామల పిహెచ్‌సి పరిధిలో కె.పెదపూడిలో వైద్యాధికారి డాక్టర్ ఎ.ఇంద్రావతి ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ భరత్ లక్ష్మి సందర్శించి సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫీవర్స్ సర్వే చేసి జ్వర పీడితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది సహకారంతో నీటి నిల్వలపై యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్ వైజర్, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న ఆరోగ్యశాఖ అధికారిణిలు భరత లక్ష్మి, ఇంద్రావతి

సమస్యలు పరిష్కరించాలని ఆశాల నిరసన

ప్రజాశక్తి-కొత్తపేట

నల్లబ్యాడ్జీలతో ఆశా వర్కర్ల నిరసన

కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని ఆశావర్కర్లు గురువారం నిరసన తెలిపారు. మండల పరిధిలోని పిఎస్‌సిల వద్ద ఒప్పంద జిఒలు అమలు చేయాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల కమిటీలు వేయాలని, పని భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని, రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేయాలని. ఆశాలు డిమాండ్ చేశారు. మండలంలోని అవిడి, వానపల్లి పిహెచ్‌సి వద్ద. ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. అనంతరం. వైద్యాధికా రులకు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వానపల్లి ఆశ వర్కర్స్ నాయకురాలు రేలవేణి. అవిడి పిఎస్సి నాయకురాలు. గౌరీ. నాయకత్వం వహించారు.

'సిపిఎస్'ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమిడివరంలో అధ్యాపకుల నిరసన

ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న సిపిఎస్ (కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్) తక్షణమే రద్దు చేయాలని ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉద్యోగులు సంఘం డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో పని చేస్తున్న సిపిఎస్ ఉద్యోగులు, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి(ఓల్డ్ పెన్షన్ స్కీమ్)ను ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ అండ్ కాలేజీ టీచర్స్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు గురువారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు భద్రత కల్పించే ఒపిఎస్ విధానాన్ని తక్షణమే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ స్థానంలో ఒపిఎస్‌ను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో కార్యాచరణను రూపొందించి ఉద్యమిస్తా మన్నారు. ఈ నిరసన లో అధ్యాపకులు కె.చిట్టిబాబు, జిబివి.పద్మనాద్ కులకర్ణి సురేష్‌రావు, డి.పళ్లంరాజు, ఎన్.తులసిలక్ష్మి, టి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-రావులపాలెం

మండలపరిధి పొడగట్లపల్లి లక్ష్మీపాలెం మినీ అంగన్‌వాడీ సెంటర్‌లో కార్యకర్త సంకు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగసత్యవేణి పాల్గొని మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉండే ఆహారపదార్థాల్లో ఎక్కువ పోషకాలు లభిస్తాయని వాటిని తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి మన ఆరోగ్యం మన చేతులలోనే ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు. అలాగే మనకు అందుబాటులో ఉండే ఆకుకూరలు, బొప్పాయి, జామ, కాయకూరలు, చిరుధాన్యాల్లో మొదలగు వాటిలో అధిక పోషకాలు లభించటమే కాకుండా మనకు అవసరమయ్యే ఐరన్ కాల్షియం లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆహారనియమాలు పాటించాలని తల్లులకు, గర్భిణులకు తగు సూచనలు చేశారు. అనంతరం మాసోత్సవాల్లో భాగంగా సీమంత వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎన్ఎమ్ వెంకటలక్ష్మి, కార్యకర్తలు సూర్యకళ, మద్మాస్ కుమారి, రజనీ, సరోజిని, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, పద్మ, రాజేశ్వరి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ ఎ. గజలక్ష్మి ఆదేశాల మేరకు కపిలేశ్వరపురం మండలం వల్లూరు, వడ్లమూరు, అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐ.మాణిక్యం తల్లులకు, గర్భిణులకు సూచనలు చేసారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పి వెంకటలక్ష్మి, శ్రమ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్‌ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం. - D.no:6-7-21/8, first floor, Sai Complex, Opp.Viveka Junior College, Balaji Road,Tuni

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 240.05 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, Opp.Zed Labs, R.R.Peta, Eluru. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road,
, Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager,
p.hemanth kumar 8074656196

హర్షకుమార్‌ను గృహనిర్బంధం చేస్తున్న పోలీసులు

మాజీ ఎంపీ హర్షకుమార్ గృహ నిర్బంధం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

మాజీ ఎంపి జివి.హర్షకుమార్‌ను బ్రదరన్ చర్చి సమీపంలోని ఆయన స్వగృహంలో త్రీటౌన్ పోలీసులు గురువారం గృహ నిర్బంధం చేశారు. ద్వారపూడిలో అంబేద్కర్, రంగా విగ్రహాల ఏర్పాటు విషయంలో రెండు సామాజిక వర్గాల మధ్య వివాదం ఏర్పడిన విషయం విధితమే. ఈ వివాదంలో దళితులు, ముస్లిములపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ హర్షకుమార్ బాధితులను పరామర్శించేందుకు బయలుదేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. పోలీసుల చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరులు సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనూ గృహ నిర్బంధాలల పరంపర కొనసాగుతోందన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే నూతన ప్రభుత్వమూ కొనసాగిస్తోందని విమర్శించారు. వైసిపి, టిడిపి అధినేతలు అంబేద్కర్‌ను అభిమానిస్తున్నప్పటికీ కింది స్థాయి నాయకులు దాన్ని పాటించట్లేదన్నారు. ద్వారపూడిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును జనసేన, వైసిపి, టిడిపి నేతలు వ్యతిరేకించడం శోచనీయం అన్నారు. ద్వారపూడి ఈ ఘటనలో గాయపడిన వారిని పరామర్శించేందుకు వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు. ద్వారపూడి పోలీసుల దిగ్బంధనంలో ఉందని మండిపడ్డారు.



సభలో మాట్లాడుతున్న చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజు

జిజియులో ఘనంగా గురుపూజోత్సవం

ప్రజాశక్తి - రాజానగరం

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలో గురువారం ఆచార్య దేవోభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ ఛాన్సలర్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవివి.సత్యనారాయణరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి మహోన్నత స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిజియు ప్రో ఛాన్సలర్, గైట్ మేనేజింగ్ డైరెక్టర్, విసి డాక్టం యు.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎంఎస్.శర్మ, డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు ఆచార్యదేవోభవ అవార్డు

ప్రజాశక్తి - నల్లజర్ల

దూబచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్న బొందల శ్రీనివాసరావుకు 'స్కోప్ ఫౌండేషన్' అందిస్తున్న 'శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచార్యదేవోభవ జాతీయ అవార్డు'కు ఎంపికయ్యారు. తాడేపల్లిగూడెంకు చెందిన డైమండ్స్ లయన్స్ క్లబ్ పేరిచర్ల మురళీకష్ణ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు.. ఆయన బోధనతో పాటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుని హెచ్ఎం బి.సుమతి, నల్లజర్ల సర్పంచ్ పల్లి జ్యోతి, నాయకులు సుబ్బారావు అభినందించారు.

CHANGE OF NAME

I, **Boggavarapu Satyanarayana,** S/o. (late) **Boggavarapu Guravayya,** D.No. 79-7-41, Syamala Nagar, Rajamahendravaram, E.G.District, A.P., I have changed name from **Boggavarapu Satyanarayana,** S/o. **Boggavarapu Guravaya** (Old Name) to **BOGGAVARAPU SATYANARAYANA,** S/o. (late) **BOGGAVARAPU GURAVAYYA** (New Name). Hence froth Iam being called **Boggavarapu Satyanarayana,** S/o. (late) **BOGGAVARAPU GURAVAYYA** for all purpose.

CHANGE OF NAME

I, **Korpu Thammayya Dora,** S/o. **Korpu Venkanna Dora,** D.No. 2-75, Gandepalli Mandalam, Singarampalem, E.G.District, A.P., I have changed my name from **Korpu Venkanna Dorah** (Old Name) to **KORPU THAMMAYYA DORA** (New Name). Hence froth Iam being called **KORPU THAMMAYYA DORA,** S/o. **KORPU VENKANNA DORA** for all purpose.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOTHAGUDEM
MATOP No. 48 OF 2024

BETWEEN:
Guiguloth Sunitha and 2 others
.....Claim Petitioners
AND
Gowdu Thrimurthulu and 2 others
.... Respondents

NOTICE

To
1) Gowdu Thrimurthulu, S/o.Chinnabbai, age 49 years, Occ: Driver, R/o.H.No.1-168, Mokka Thota, Chitrada village, Pithapuram Mandal, East Godavari District. A.P., respondent No.1 herein.
2) Gubbala Sravana Gowri, C/o.Gubbala Srinu, ge 27 years, Occ: Owner crime Tanker vehicle No.AP-26-TB-0135,, R/o.H.No.1-15, Ambedkar Street, Chitrada village, Pithapuram Mandal, East Godavari Dist. A.P. respondent No.2 herein.

Please take the notice that the above case is posted for respondent No.1 and 2 of your appearance on 24-09-2024 at about 10.30 AM. As such, you should appear in person or through an advocate, if fails is appear before the Hon'ble Court the matter will be decided ex-parte.

By order of the court.

Date: -08-2024 — **IMMADI RAVI**
Kothagudem — **Advocate for Petitioner Kothagudem.**